


జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దిన పత్రిక
సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి జిల్లాల నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను ఆసక్తి గలవారు సంప్రదించండి.
శెట్టి వెంకటేష్ గౌడ్ సీఈవో
సెల్ నెంబర్ : 9052045 435,9542522611.

బుధవారం 4 ఫిబ్రవరి 2026 | వెల : రూ 2/- | పేజీలు : 4 | సంపుటి : 1 సంచిక : 248 | ప్రచురణ : తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : కాసే అమృత

## ఫేజ్–II సంస్కరణల అమలుకు సచివాలయంలో కీలక నిర్ణయాలు




సందేశం టైమ్స్, హైదరాబాద్, 04-02-2026 – కంప్లయన్స్ రిడక్షన్ మరియు డీ-pెగ్యులేషన్ సంస్కరణల అమలుపై రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశానికి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణ రావు అధ్యక్షత వహించగా, భారత ప్రభుత్వ కార్యదర్శి శ్రీమతి సుకృతి లేఖి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అధికారులు ఫేజ్-Iలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించిన విశేష పనితీరును ప్రశంసిస్తూ, ఫేజ్-IIలోనూ అదే ఉత్సాహంతో ముందుకెళ్లి సమాన విజయాలు సాధిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఫేజ్-IIలో మొత్తం 23 ప్రాధాన్య రంగాలు, 5 ఐచ్ఛిక ప్రాధాన్య రంగాలు గుర్తించి, ప్రక్రియల సరళీకరణతో పాటు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మెరుగుపర్చడమే లక్ష్యంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నిర్దేశిత గడువులకు ముందే లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేస్తూ, సంస్కరణల సమర్థ అమలుకు అవసరమైన చట్టాలను రానున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో తీసుకురావాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ సమావేశం జాతీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా నియంత్రణ సంస్కరణలు, పాలనా వ్యవస్థల బలోపేతంపై రాష్ట్ర ప్రభుత్వ ృఢ సంకల్పాన్ని చాటింది. ఈ సమావేశంలో ఎంఏ&యుడీ, వైఎటీ&సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, పరిశ్రమలు & వాణిజ్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, ఎంఏయూడీ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, రెవెన్యూ (సీటీ & ఎక్సైజ్) కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## రైతు నేస్తం వేదికగా రైతులతో నేరుగా ముచ్చటించిన మంత్రి తుమ్మల

సందేశం టైమ్స్ హైదరాబాద్, 04.02.2026 , 03/02/2026 ఈ రోజు హైదరాబాద్‌లో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల ద్వారా పొందుతున్న లాభాలను మంత్రికి వివరించగా, రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర మరియు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇఫ్కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ కృపా శంకర్ నానో యూరియా వినియోగ విధానం, ప్రయోజనాలను వివరించగా, పీజేటీఎస్ఏయూ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు, డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు మరియు వాటి నియంత్రణపై శాస్త్రీయంగా వివరించారు. యూరియా యాప్ అమలుపై రైతుల అభిప్రాయాలు తెలుసుకున్న మంత్రి, యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తేనెటీగల పెంపకంతో అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామ రైతు రామకృష్ణను, ప్రకృతి వ్యవసాయంతో లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లా రైతు శివను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల ప్రారంభించిన కంది కొనుగోలు కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తంలో రైతుల అవసరాలకు అనుగుణంగా అంశాలు నిర్ణయించి, పొలాల నుంచే ప్రత్యక్ష ప్రదర్శనలు, రైతు అనుభవాలు చూపేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి, రైతు నేస్తం వేదిక రైతుల సంక్షేమానికి మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహణ




సందేశం టైమ్స్ హైదరాబాద్, 04.02.2026 డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంగళవారం ఉదయం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి 10.15 గంటల వరకు జరిగిన ఈ మాక్ డ్రిల్‌లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే చేపట్టాల్సిన చర్యలు, అగ్నిమాపక పరికరాల వినియోగ విధానం, రక్షణ చర్యలపై సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమాన్ని సచివాలయం సీఎస్ఓ దేవీదాస్ పర్యవేక్షణలో నిర్వహించగా, అసిస్టెంట్ కమాండెంట్లు అప్పాజీ, పవన్ కుమార్, ఏడీఎఫ్ఓ జి.వి. ప్రసాద్, ఎస్ఎఫ్ఓ జాన్యా తదితరులు పాల్గొన్నారు. సచివాలయానికి చెందిన సుమారు 100 మంది టీజీఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఈ మాక్ డ్రిల్‌లో పాల్గొని అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ప్రాయోగిక శిక్షణ పొందారు.




## మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సందేశం టైమ్స్ సూర్యాపేట, 04.02.2026 జిల్లాలో మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో జిల్లా మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, తాసిల్దార్లతో మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 7, 8, 9 తేదీలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది సంబంధిత ఫెసిలిటేషన్ సెంటర్లలో తమకు కేటాయించిన మున్సిపాలిటీకి చెందిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ జారీ చేసిన అనంతరం సాధారణ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండదని, కావున ఈ విషయాన్ని అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది గమనించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డివిజనల్ పీఓ నారాయణరెడ్డి, ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్ ప్రారంభం... ప్రమాదాల నివారణే లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

సందేశం టైమ్స్ హైదరాబాద్, 04.02.2026 తెలంగాణలో రోడ్డు ప్రమాదాలను నివారించి మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రతి మోటార్ సైకిల్, మోటార్ వాహనం ఉన్న వ్యక్తి వరకు ఈ ఆన్‌లైన్ ప్రతిజ్ఞా సర్టిఫికెట్ చేరాలని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులతో కలిసి రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞా హామీ పత్రం ఇవ్వాలన్నదే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రోడ్డు భద్రత కేవలం చట్ట అమలుతోనే సాధ్యమయ్యేది కాదని, కుటుంబం నుంచే మొదలై సమాజమంతా భాగస్వాములయ్యే ఉద్యమంగా మారాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు-తల్లిదండ్రుల మధ్య ఉన్న బంధాన్ని ఉపయోగించి రోడ్డు భద్రతపై అవగాహన పెంచితే ప్రమాదాలు తగ్గి ప్రాణాలు రక్షించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా శాఖ అధికారులు ఈ ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఉద్యమంగా రూపుదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు చంద్రశేఖర్ గౌడ్, శివలింగయ్య, రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యుడు నవీన్ పెట్టెం తదితరులు పాల్గొన్నారు.

## 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ కోసం తెలంగాణకు ప్రత్యేక నిధుల ప్రణాళిక – సి.ఎస్. రామకృష్ణా రావు

సందేశం టైమ్స్ , హైదరాబాద్, ఫిబ్రవరి 3: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో తెలంగాణకు దక్కాల్సిన నిధుల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సూచించారు. నేడు సాయంత్రం డా. బీ.ఆర్. అంబేడ్కర్ సచివాలయంలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశంలో సి.ఎస్. రామకృష్ణా రావు, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా క్రమబద్ధమైన ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సీ.ఎస్. వివరించినట్లుగా, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఐదు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి ఉంది. తెలంగాణకు ప్రస్తుత జనాభా నిబంధనల ప్రకారం కనీసం 25,000 కోట్ల రూపాయల వనరులు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫార్మా రంగ అభివృద్ధి, సెమి కండక్టర్ తయారీ, వ్యవసాయ రంగ అభివృద్ధి వంటి ప్రధాన రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, రాష్ట్రం వ్యాప్తి పరమైన అభివృద్ధిని పొందగలదని సి.ఎస్. పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలను కలిపే టెంపుల్ కారిడార్ అభివృద్ధి, వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ పరిధిలో పారిశ్రామిక, వాణిజ్య, మరియు పర్యాటక రంగాల విస్తరణకు కూడా ఈ బడ్జెట్ అవకాశాలు సృష్టిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి మరిన్ని 10,000 కోట్ల రూపాయల వనరులు అందేలా సంబంధిత శాఖల కార్యదర్శులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ. ఆనంద్, వికాస్ రాజ్, సంజయ్ కుమార్, జయేష్ రంజన్, సవ్య సాచి ఘోష్, అహ్మద్ నదీమ్, ప్రధాన కార్యదర్శులు సందీప్ సుల్తానియా, నవీన్ మిట్టల్, ఎన్. శ్రీధర్ మరియు వివిధ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.



## కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ బోణీ... 31వ వార్డులో ఎర్నేని కుసుమ బాబు ఏకగ్రీవ విజయం

సూర్యాపేట సందేశం టైమ్స్ కోదాడ, 04.02.2026 కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బోణీ కొట్టింది. స్థానిక 31వ వార్డు నుంచి కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేయగా, గత మూడు రోజులుగా వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో కుసుమ బాబుపై పోటీలో ఉన్న అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఆమె పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కుసుమ బాబు మాట్లాడుతూ తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి, పోటీ నుంచి నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు, స్థానిక వార్డు నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కుసుమ బాబును, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబును స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా అభినందించారు.

## బీసీ సమగ్ర అధ్యయనంలో భాగంగా (04-02-2026) విద్యాశాఖ అధికారులతో బీసీ కమిషన్ సమావేశం

సందేశం టైమ్స్ హైదరాబాద్, 04.02.2026 తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సమగ్ర అధ్యయనంలో భాగంగా వివిధ ప్రభుత్వ విభాగాల నుంచి సమాచార సేకరణ చేపడుతోంది. ఇందులో భాగంగా విద్యా సంబంధిత అంశాలపై సమాచార సేకరణ కోసం రేపు బుధవారం (04-02-2026) మధ్యాహ్నం 12 గంటలకు కమిషన్ సంబంధిత విద్యాశాఖ విభాగాధిపతులతో సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి విద్యాశాఖకు చెందిన వివిధ విభాగాల అధిపతులు హాజరుకావాలని కమిషన్ కోరింది. ముఖ్యంగా విద్యార్థుల వివరాల సేకరణకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.



## ఆందోల్- జోగిపేట 13వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి పట్లూరి శేఖర్ గడపగడప ఎన్నికల ప్రచారం ప్రారంభించారు

ఆందోల్-జోగిపేట, ఫిబ్రవరి 3 (సందేశం టైమ్స్ - సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్): జోగిపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ పూర్తి చేసిన పట్లూరి శేఖర్ గడపగడప ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పత్రికా, టెలివిజన్, సోషల్ మీడియా ప్రచారం, పార్టీ ప్రచార ప్రమోషన్ లేకుండా, ప్రభుత్వ మరియు ఎన్నికల నియమావళి ప్రకారం, ప్రజలకు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రత్యక్షంగా ఇంటింటి చేరి ఎన్నికల బరిలోకి దిగిన ఉద్దేశ్యం, గడపగడప ప్రచారం ద్వారా వార్డులో ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్లతో సమీక్షించడం జరుగుతోంది.

## సంగారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో వేగం పెరిగింది



సందేశం టైమ్స్ సంగారెడ్డి, 04.02.2026 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని చిన్న కంజర్ల 18వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఉత్కంఠగా కొనసాగుతోంది. సోమవారం టీఆర్ఎస్ అభ్యర్థి మన్నే దుర్గేష్ వార్డులోని వివిధ కాలనీల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఓటర్లను కలిసి తమ సమస్యలను తెలుసుకోగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై వివరించారు. గెలుపొందితే వార్డులో రోడ్లు, వీధి దీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో అవగాహన కార్యక్రమం

సందేశం టైమ్స్ సంగారెడ్డి, 04.02.2026 అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో కేన్సర్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కేన్సర్ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ప్రాణాంతక వ్యాధిగా మారిందని, అయితే ప్రారంభ దశలో గుర్తించి సరైన వైద్య చికిత్స తీసుకుంటే పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా మహిళలు, యువత ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు కేన్సర్ లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలు, ప్రారంభ దశలో గుర్తింపు ప్రాముఖ్యతను వివరించగా, మహిళల్లో ఎక్కువగా కనిపించే బ్రెస్ట్, సర్వికల్ కేన్సర్‌లు, యువతలో పెరుగుతున్న మౌత్, లంగ్ కేన్సర్‌లకు పొగాకు, ధూమపానం ప్రధాన కారణాలని తెలియజేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం, మానసిక ఒత్తిడి నియంత్రణ ద్వారా కేన్సర్ నివారణ సాధ్యమని పేర్కొంటూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, స్క్రీనింగ్ పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన పోస్టర్లు, సమాచార పత్రాలు పంపిణీ చేయగా, కేన్సర్ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఇంద్రేశం మున్సిపాలిటీ 16వ వార్డులో బీజేపీ అభ్యర్థి కెరటాల లక్ష్మి జంగయ్య ప్రచారం

సందేశం టైమ్స్ ఇంద్రేశం, 04.02.2026 పటాన్చెరు మండలంలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో 16వ వార్డు నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెరటాల లక్ష్మి జంగయ్య ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా గ్రామ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన మినీ పోస్టర్‌ను విడుదల చేశారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఎస్టీపీ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నిర్మాణం, చెరువును కాలుష్య రహితంగా పరిరక్షించడం, గ్రామంలో పండుగలు-జాతరలను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం, ఆలయ నిర్మాణాలను పూర్తి చేయడం, డ్రైనేజీ నీరు నిలవకుండా సమర్థవంతమైన వ్యవస్థ ఏర్పాటు, త్రాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, పారిశుధ్యం వంటి మున్సిపల్ సేవలను మెరుగుపరచడంపై తన ప్రాధాన్యతలను పోస్టర్‌లో వివరించారు. యువత ఆరోగ్యంగా ఎదగేందుకు ప్రత్యేక క్రీడా మైదానం ఏర్పాటు అంశాన్ని కూడా పేర్కొన్నారు. ఈ మినీ పోస్టర్‌ను మందుమూల శివారెడ్డి, మందుమూల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు ప్రచార బృందం తెలిపింది.



## అందోల్- జోగిపేట రూపురేఖలు మారనున్నాయి : కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటనతో అభివృద్ధి వివరాల వెల్లడి

సందేశం టైమ్స్ అందోల్-జోగిపేట, 04.02.2026 అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల అధికారిక జాబితాను ప్రకటించారు. మొత్తం 20 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో సుమారు 16,550 మంది ఓటర్లు ఉండగా,రిజర్వేషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగల అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపినట్లు నాయకులు తెలిపారు.గత 25 నెలల్లో కేవలం అందోల్-జోగిపేట మున్సిపాలిటీకి రూ.250 కోట్ల నిధులు మంజూరు కాగా, మరో రూ.320 కోట్ల విలువైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను మంత్రి దామోదర రాజనరసింహ ప్రభుత్వానికి పంపగా త్వరలోనే గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. మంత్రి గారి కృషితో జోగిపేట-అజ్జమర్రి రహదారి అభివృద్ధికి రూ.80 కోట్లు, సంగుపేట-అన్నసాగర్ నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి రూ.20 కోట్లు, కొత్త మున్సిపల్ కార్యాలయ భవనం, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, వివేకానంద పార్క్, అందోల్ చెరువు సుందరీకరణ, RDO కార్యాలయం, వెల్‌కమ్ ఆర్చ్, ICDS భవనం వంటి అనేక కీలక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే విద్యా, పట్టణ మౌలిక వసతుల రంగాల్లో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, రానున్న రోజుల్లో ఇందిరమ్మ ప్లాట్లు, ఇందిరమ్మ ఇళ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ విస్తరణ, ఉపాధి కల్పన, వృద్ధాప్య మరియు దివ్యాంగుల పింఛన్ల వంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదాలతో ఘన విజయం సాధించి అందోల్-జోగిపేటను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేసింది.



## మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో 15వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా చిట్టిబాబు(ఎ సత్యనారాయణ

జోగిపేట ఫిబ్రవరి 3( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా జోగిపేట మున్సిపాలిటీ 15వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నట్లు ఎ.సత్యనారాయణ (చిట్టిబాబు) తెలిపారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులు, మార్గదర్శకత్వంతో మరోసారి ఎన్నికల బరిలోకి దిగుతున్నానని ఆయన చెప్పారు.గత ఎన్నికల్లో ప్రజలు తనపై ఉంచిన నమ్మకం, ప్రేమే తన రాజకీయ జీవితానికి బలమని పేర్కొన్నారు. కౌన్సిలర్‌గా తన పదవీ కాలంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు,వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశానన్నారు. ప్రజల కష్టసుఖాల్లో కుటుంబ సభ్యుడిలా అండగా నిలవడం తన లక్ష్యమని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే, మంత్రి సహకారంతో 15వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని చిట్టిబాబు హామీ ఇచ్చారు.



## శాసన మండలి భవన పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

సందేశం టైమ్స్ హైదరాబాద్, 04.02.2026 తెలంగాణ శాసన సభ ప్రాంగణంలోని తెలంగాణ శాసన మండలి భవనం పునర్నిర్మాణ పనులను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంగళవారం పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అతి త్వరలోనే శాసన మండలి హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో, చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి కార్యదర్శి డా. నరసింహాచార్యులు, ఆర్అండ్‌బీ, అగాఖాన్ సంస్థ తదితర అధికారులతో కలిసి జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే బడ్జెట్ సమావేశాలను అసెంబ్లీ పక్కనే ఉన్న ఈ భవనంలోనే నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఇప్పటికే పూర్తైన పనులపై ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారని తెలిపారు. శాసన మండలి బడ్జెట్ సమావేశాలు ఇదే భవనంలో నిర్వహించేలా పనులను వేగవంతం చేసి ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసి అధికారులకు అప్పగించాలని సూచించారు. పనుల్లో ఆలస్యం జరిగితే కాంట్రాక్టు పనులను రద్దు చేస్తామని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హెచ్చరించారు.



## కేంద్ర బడ్జెట్ నిధులు రాష్ట్రానికి దక్కేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి : సీఎస్ కె. రామకృష్ణా రావు

సందేశం టైమ్స్ హైదరాబాద్, 04.02.2026 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రాష్ట్రానికి దక్కాల్సిన నిధుల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రణాళికబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సూచించారు. మంగళవారం సాయంత్రం డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించిందని, ఇందులో 15 శాతం జనాభా ఉన్న తెలంగాణకు కనీసం రూ.25 వేల కోట్లు రావాల్సి ఉందని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్‌లో ఫార్మా రంగం, సెమీకండక్టర్ తయారీ, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినందున ఆ దిశగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం-వరంగల్-కరీంనగర్ జిల్లాలను అనుసంధానిస్తూ టెంపుల్ కారిడార్ అభివృద్ధికి అవకాశం ఉందని, వరంగల్‌లో మామునూరు ఎయిర్‌పోర్ట్ రావడం వల్ల ఈ జిల్లాల్లో పర్యాటకం, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి గణనీయమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రానికి మరో రూ.10 వేల కోట్లు రావాల్సి ఉన్నందున సంబంధిత శాఖల కార్యదర్శులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. 16వ ఆర్థిక కమిషన్‌లో 2011 జనాభా ప్రాతిపదికతో పాటు డెమోగ్రాఫిక్ ఏరియా, పథకాల అమలు సామర్థ్యం, నిధుల వినియోగం వంటి అభివృద్ధి ఆధారిత సూచికల ప్రకారం నిధుల కేటాయింపు ఉంటుందని, కేంద్రంలో వినియోగం కాకుండా మిగిలిన నిధులు రాష్ట్రానికి దక్కేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారుల వివరాలను ఆన్‌లైన్‌లో ఫార్వర్డ్ చేయాలి


### జిల్లా యువజన & క్రీడల అధికారి

సందేశం టైమ్స్ సూర్యాపేట, ఫిబ్రవరి 04:- మండల/మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, యోగా, చెస్, కరాటే క్రీడా పోటీలలో ఎంపికైన క్రీడాకారుల వివరాలను సంబంధిత ఎంఈఓలు (MEOs) తప్పనిసరిగా తమ ఎంఈఓ లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయికి ఫార్వర్డ్ చేయాలని జిల్లా యువజన & క్రీడల అధికారి తెలిపారు. మండల/మున్సిపాలిటీ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయికి ఫార్వర్డ్ చేసినపుడే, అసెంబ్లీ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఫార్వర్డ్ చేయడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఎంఈఓ లాగిన్‌కు సంబంధించిన వివరాలను ఇప్పటికే చీఫ్ మినిస్టర్ కప్ వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేసినట్లు తెలిపారు. ఫార్వర్డ్ చేసే సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే 9642969369 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## కోదాడ మున్సిపాలిటీ ఎన్నికలు: నామినేషన్ విత్‌డ్రా కారణంగా 3 కాంగ్రెస్ వార్డులు కైవసం

సూర్యాపేట | కోదాడ

కోదాడ టౌన్ కోదాడ, ఫిబ్రవరి 3 (సందేశం టైమ్స్ - ప్రతినిధి): కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో 11, 21, 31 వార్డుల పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ విత్‌డ్రా చేయడంతో ఈ మూడు వార్డులు కాంగ్రెస్ పార్టీ కైచే కాబడింది. 11వ వార్డ్‌లో దేవరపల్లి మల్లేశ్వరి, 21వ వార్డ్‌లో కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, 31వ వార్డ్‌లో ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు కాంగ్రెస్ తరపున విజయం సాధించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మంత్రి ఉత్తమ్ దంపతులకు మరియు నామినేషన్ విత్‌డ్రా చేసిన ఇతర అభ్యర్థులకు కృతజ్ఞతలు తెలిపారు



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీ-ఫాం పంపిణీ కార్యక్రమం - సంగారెడ్డి మండలం

సందేశం టైమ్స్, సంగారెడ్డి, ఫిబ్రవరి 03:- సంగారెడ్డి మండలంలో, మున్సిపల్ ఎన్నికల సందర్భంలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీ-ఫాంలను అశోక్ నగర్ లోని కాట నివాసంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు, పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, స్థానిక పార్టీ నాయకులు మరియు అభ్యర్థుల సహాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం కేవలం ఫార్మాలిటీగా నిర్వహించబడింది, ఏ విధమైన ఓటు హామీ లేదా ప్రచార కార్యక్రమం జరగలేదు. అభ్యర్థుల శ్రద్ధ, నియమావళి ప్రకారం కార్యక్రమాన్ని పరిపాలించారు.



## వట్‌పల్లి గ్రామంలో యువకుడు అదృశ్యం - కేసు నమోదు

వట్పల్లి ఫిబ్రవరి 3( సందేశం టైమ్స్ వట్పల్లి మండల్ రిపోర్టర్ సిహెచ్ బస్వరాజు) సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి గ్రామంలో నివాసం ఉంటున్న డమ్ము వెంకటేష్ (31), తండ్రి హన్మంత రావు, వృత్తి మేస్త్రి, జనవరి 31, 2026న ఉదయం సుమారు 4 గంటల సమయంలో ఇంట్లో నిద్రలేచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకట సాయి వైన్స్ షాప్ సమీపంలోని ఇంట్లో నివసిస్తున్న వెంకటేష్ ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదని తెలిపారు. దీంతో వెంకటేష్ సోదరుడు డమ్ము అశోక్ కుమార్ (34) ఫిర్యాదు మేరకు వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అదృశ్యమైన వ్యక్తి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు వట్‌పల్లి ఎస్ఐ (సెల్ నెం. 8712656755) లేదా జోగిపేట సీఐ (సెల్ నెం. 8712656723)కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కావద్దు - విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ సూచన



సూర్యాపేట సందేశం టైమ్స్ నల్లగొండ, ఫిబ్రవరి 04 :- పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఇష్టంగా చదవాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ.శ్రీధర్, ఐఏఎస్ అన్నారు. మంగళవారం నల్లగొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్స్, గురుకుల విద్యాసంస్థల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం ఇంగ్లీష్‌పై సరైన అవగాహన లేకపోవడమేనని పేర్కొన్నారు. 8వ తరగతి నుంచే ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ స్కిల్స్ పెంపొందించాలని సూచించారు. గురుకుల విద్యా విధానం ప్రైవేట్ పాఠశాలలకంటే మెరుగైనదని, క్రమశిక్షణతో కూడిన వాతావరణం, నాణ్యమైన బోధన, వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే సెక్రటరీ బడుగు సైదులు మాట్లాడుతూ, ఇంగ్లీష్, మ్యాథ్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి విద్యార్థులను భవిష్యత్తులో కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధం చేయాలని, నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని, పేరెంట్స్ మీటింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఏ.సంజీవ, ఉమ్మడి జిల్లాల ఆర్‌సీవో స్వప్న, శాఖాధికారులు, హాస్టల్ ఆఫీసర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.




## సంగారెడ్డి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ 38 కౌన్సిలర్ అభ్యర్థుల భీ-ఫారమ్‌ల సమర్పణ


సంగారెడ్డి, ఫిబ్రవరి 3 (సందేశం టైమ్స్ - సంగారెడ్డి టౌన్ ప్రతినిధి బి. సంగమేశ్వర్): సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ బలపరిచిన 38 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల భీ-ఫారమ్‌లను మున్సిపాలిటీ కార్యాలయంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎన్‌జీవోస్ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి పాల్గొని అభ్యర్థులకు భీ-ఫారమ్‌లను అందజేశారు.ఈ సందర్భంలో వారు, పార్టీ పరంగా అభ్యర్థులకు అవసరమైన ప్రక్రియలు పూర్తయ్యాయని, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఉండే నియమావళిని పాటిస్తూ అభ్యర్థులు ప్రజల మధ్యకు వెళ్లి తమ ప్రతిపాదనలు వివరించాలని సూచించారు.



## మరవెల్లి గ్రామంలో శివ స్వాముల కలశం పూజ గురు స్వామి బస్వరాజు ఆధ్వర్యంలో

వట్పల్లి ఫిబ్రవరి 3 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం పరిధిలో నీ మరవెల్లి గ్రామంలోని తమ్మాలి సంగమ్మ స్వగృహంలో ఘనంగా నిర్వహించిన శివ స్వాముల కలశం పూజా కార్యక్రమంలో పరమశివుని పూజలు, భజన, కీర్తనలతో భక్తులను ఆహ్లాదపరిచారు. గురు స్వామి బస్వరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీ. సంగమేశ్వర్ స్వామి, శేఖర్ స్వామి, నేరడిగుంట గురు స్వామి, శ్యామ్ స్వామి, సంగమేష్ స్వామి, శివహరి స్వామి, అరునోదయ్ స్వామి, మనోజ్ స్వామి, నందు స్వామి, వెంకటేశం కత్తి స్వామి, నాగేష్ స్వామి, శివకుమార్ కత్తి స్వామి, మహేష్ కన్నె స్వామి, కిరణ్ కన్నె స్వామి, రాజు కన్నె స్వామి పాల్గొని శివాగోషాలను పలికారు. కార్యక్రమం సంప్రదాయ వైభవంతో, భక్తిమయ వాతావరణంలో ఘనంగా ముగిసింది.

## TG: మున్సిపల్ ఎన్నికల్లో ముగిసిన కీలక ఘట్టం




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ ఫిబ్రవరి 3 మున్సిపల్ ఎన్నిక(Telangana Municipal Elections)ల్లో కీలక సమావేశం ఘట్టం ముగిసింది. నామినేషన్లు ఉపసంహరణకు గడువు ముగిసింది. మంగళవారం సాయంత్రం 3 గంటల వరకూ ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు.మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఫిబ్రవరి 11వ తేదీన ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఎక్కడైనా రీపోలింగ్ నిర్వహించాల్సివస్తే ఫిబ్రవరి 12న నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 13న ఫలితాలు ప్రకటించనున్నారు. ఫిబ్రవరి 16న 116 మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక, 7 కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉండనుంది.మొత్తం 52,43,000 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈసీ అధికారులు తెలిపారు. పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి భద్రత కల్పిస్తామన్నారు. రిటర్నింగ్ అధికారులకు సహకరించాలని పార్టీలను కోరారు. కాగా, ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ఈ ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి.


## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### రాష్ట్ర హౌసింగ్ ఎం.డీ వీ.పీ.గౌతమ్





సంగారెడ్డిఫిబ్రవరి 3( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆయన, అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాకు మంజూరైన 12,479 ఇందిరమ్మ ఇళ్లలో 8081 గ్రౌండింగ్ కాగా 6549 ఇళ్లు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో సుమారు 4,000 ఇళ్లు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయని, వాటిని మార్చి 31లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులకు నిధుల కొరత లేదని పేర్కొంటూ, గ్రౌండ్ కాని ఇళ్లను వెంటనే గ్రౌండ్ చేయించాలని, లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ ఏఈలు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.




## ఘనంగా చింత సాయినాథ్ జన్మదిన వేడుకలు

సంగారెడ్డి/జనవరి 03(సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి: బి. సంగమేశ్వర్) సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు.చింత సాయినాథ్ జన్మదిన వేడుకలు సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చింత సాయినాథ్ అందరి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగింది.



## TG: మున్సిపల్ ఎన్నికల్లో ముగిసిన కీలక ఘట్టం

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ ఫిబ్రవరి 3 మున్సిపల్ ఎన్నిక(Telangana Municipal Elections)ల్లో కీలక సమావేశం ఘట్టం ముగిసింది. నామినేషన్లు ఉపసంహరణకు గడువు ముగిసింది. మంగళవారం సాయంత్రం 3 గంటల వరకూ ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు.మొత్తం 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఫిబ్రవరి 11వ తేదీన ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఎక్కడైనా రీపోలింగ్ నిర్వహించాల్సివస్తే ఫిబ్రవరి 12న నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 13న ఫలితాలు ప్రకటించనున్నారు. ఫిబ్రవరి 16న 116 మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక, 7 కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉండనుంది.మొత్తం 52,43,000 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈసీ అధికారులు తెలిపారు. పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి భద్రత కల్పిస్తామన్నారు. రిటర్నింగ్ అధికారులకు సహకరించాలని పార్టీలను కోరారు. కాగా, ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ఈ ఎన్నికలు అత్యంత కీలకంగా మారాయి.



# భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందం దిగుమతులు తగ్గించి ఎవిరాహిత్యాన్ని పెంచి సంబంధాలు బలోపేతం

సందేశం టైమ్స్ హైదరాబాద్, 04.02.2026 : భారత్ మరియు యునైటెడ్ స్టేట్స్ మధ్య సంక్షేమ, వ్యాపార సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కొత్త వాణిజ్య ఒప్పందం పై ముందడుగు వెలికితీతైంది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా పాకిస్థాన్ వరకూ వర్షాదిష్ట శరిణాలను తగ్గించి భారత మాల్లుపై ఉన్న టారిఫ్ రేటును సుమారు 50% నుండి 18%కి తగ్గించేందుకు అంగీకరించింది, ఇది భారత ఉత్పత్తుల అమెరికాలోని మార్కెట్‌లో పోటీ సామర్థ్యాన్ని పెంచే దిశగా కీలకమైన మార్పుగా కనిపిస్తుంది.ఒప్పందం కింద, భారత్ కూడా కొన్ని అమెరికా ఉత్పత్తులపై ఉన్న నికర ఆమదాని ఆదాయపు పన్నులను తగ్గించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు ప్రతిపక్ష వాక్యాలలో తెలిపారు, అలాగే గడచిన కొన్ని నెలల్లో భారత రవాణా రంగం మరియు వ్యవసాయంలో అమెరికా ఉత్పత్తుల కొనుగోలు పెంచే అంశం కూడా చర్చలో ఉంది. ఈ వ్యూహాత్మక ఒప్పందం తర్వాత భారత మార్కెట్లు సానుకూలంగా స్పందించి, నిఫ్టీ సూచిక ప్రధాన సూచికలో రుపాయి విలువ పెరిగేలా ప్రభావం చూపినట్లు ఆర్థిక వర్గాలు పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందాన్ని విజయవంతంగా ముగియబడినట్లు ప్రకటించినప్పుడు భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. వాణిజ్య నిబంధనలు రద్దు చేయడమే కాకుండా రెండు దేశాల్లోని వ్యాపార రంగాలకు కొత్త అవకాశాలు తెచ్చిపెట్టే ధోరణిని ఈ ఒప్పందం సూచించే పనిగా పరిగణిస్తున్నారు.ఈ ఒప్పందం ద్వారా ఉత్పత్తుల ఎగుమతి-దిగుమతి కొంత మేర పెరిగే అవకాశముందని, ప్రత్యేకంగా గరిష్టంగా రవాణా, చిత్ర, వ్యవసాయ వస్తువుల రంగాల్లో భారత్‌కు మరింత వ్యాపార అవకాశాలు సృష్టిస్తుందని సూచించబడుతోంది

## స్పోర్ట్స్ న్యూస్

### పాక్ ప్రభుత్వం నిర్ణయం: టి20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్‌కు దూరం

సూర్యాపేట/హైదరాబాద్, ఫిబ్రవరి 03: 2026 టి20 వరల్డ్ కప్‌లో భారత్‌తో జరగాల్సిన గ్రూప్‌స్టేజ్ మ్యాచ్‌కు పాకిస్థాన్ జట్టు పాల్గొనదని పాక్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు అనుమతి ఇచ్చినప్పటికీ, ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో షెడ్యూల్ అయిన మ్యాచ్‌లో పాక్ జట్టు మైదానంలోకి దిగబోదని ప్రభుత్వ అధికారిక ఎక్స్ (X) ఖాతా ద్వారా వెల్లడించింది. ఇండియా-పాక్ మ్యాచ్‌లు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందినవిగా ఉండటంతో, ఈ నిర్ణయం క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చకు దారితీస్తోంది. ఈ పరిణామంతో భారీ ఆర్థిక నష్టం, టెలివిజన్ ప్రసారాలపై ప్రభావం, అభిమానుల స్పందన వంటి అంశాలు ఉత్పన్నమవుతాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కూడా ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. 2026 టి20 వరల్డ్ కప్‌ను భారత్ మరియు శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్నాయి, ఇది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. పాకిస్థాన్ జట్టు మిగతా మ్యాచ్‌లలో పాల్గొననుండగా, భారత్‌తో మ్యాచ్‌కు దూరంగా ఉండటం టోర్నమెంట్‌లో కీలక పరిణామంగా మారింది




## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు: ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

సందేశం టైమ్స్ | అమరావతి/హైదరాబాద్ | 04-02-2026 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుమల శ్రీవారి ప్రసాదంగా ప్రసిద్ధి చెందిన లడ్డూలో కల్తీ జరిగిందనే ఆరోపణలపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సుమారు మూడు గంటల పాటు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాన్ని సుదీర్ఘంగా చర్చించి, ఇప్పటికే సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) అందించిన నివేదికలు మరియు దాఖలైన చార్జిషీట్ల మధ్య ఉన్న వ్యత్యాసాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని భావించి ఈ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తిరుమల లడ్డూ వ్యవహారం కోట్లాది భక్తుల విశ్వాసాలతో ముడిపడి ఉన్న అంశమని మంత్రివర్గ సభ్యులు పేర్కొంటూ, ఈ కేసులో పూర్తి స్థాయి, పారదర్శక విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుకు తీసుకురావడమే కమిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ నివేదికను ఆధారంగా తీసుకుని అందులోని అన్ని అంశాలపై లోతైన విచారణ జరిపి, తప్పిదాలకు బాధ్యులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకునేలా కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుందని వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యి నాణ్యతపై కల్తీ ఆరోపణలు వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, ప్రభుత్వ తాజా నిర్ణయంపై రాజకీయ, సామాజిక వర్గాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి.




## స్ట్రాప్‌లెస్ డ్రెస్‌లో శ్రీలీల మెరుపులు.. ధనుష్ సినిమాలో లక్కీ ఛాన్స్!

సందేశం టైమ్స్ | హైదరాబాద్ | 04-02-2026 టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న యువ నటి శ్రీలీల తాజాగా స్ట్రాప్‌లెస్ చెకర్డ్ డ్రెస్‌లో కనిపించి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఫ్యాషన్ లుక్‌తో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌గా నిలిచిన ఈ ఫోటోలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న కొత్త చిత్రంలో శ్రీలీలకు కీలక అవకాశం దక్కినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఈ లక్కీ ఛాన్స్‌తో ఆమెకు పాన్ ఇండియా స్థాయిలో మరింత గుర్తింపు వచ్చే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే తెలుగులో టాప్ హీరోయిన్‌గా ఎదుగుతున్న శ్రీలీల, ధనుష్ చిత్రంతో కోలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమవుతుండటంతో ఆమె కెరీర్ మరో మెట్టు ఎక్కినట్లేనని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.